2 లో..



## హరిత విప్లవాన్ని తెచ్చిన ఘనత ఇందిరాగాంధీదే

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 1 నవంబర్ 2025 పేజీలు : 14

## నేలకొరిగిన పొలాలను పరిశీలించిన ఏఈవో.



**నడిగూడెం, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి:**

మొంథా తుఫాన్ దాటికి నేలకోరిగిన వరి పొలాలను మండల వ్యాప్తంగా వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో గల తంగెళ్ళ మహేష్ రైతు తనకున్న కొద్దిపాటి విస్తీర్ణంలో వరి సాగు చేయగా తుఫాన్ దాటికి మొత్తం నేలమట్టం కావడంతో కన్నీటి పర్యంతమయ్యాడు.పంట చేతికొస్తున్న దశలో పొలం పడిపోవడంతో ఆశలు గల్లంతయ్యాయని,అప్పు తీసు కొచ్చి మరీ పెట్టుబడి పెట్టామని రైతు ఏఈఓతో ఆవేదన చెందాడు.ఏఈఓ మాట్లాడుతూ జరిగిన పంట నష్టం పై ప్రాథమిక సమాచారం సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు..

## ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు
# తీసుకురావాలి

- రామడుగు ఐకెపి కేంద్రంలో దాన్యం పరిశీలన
- కలెక్టర్ ఇలా త్రిపాఠి



**హాలియా,అక్టోబర్31(ప్రజా జ్యోతి) :**

మొంథా తుఫాన్ తీవ్రత తగ్గడం కారణంగా రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపిచాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె మండలంలోని రామడుగు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడారు.కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన దాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో వర్షాలకు రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా టార్పాలిన్ పట్టాలు ఇవ్వాలని ఆదేశించారు.వర్షాలు తగ్గుముఖం పట్టడంతో తేమశాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేయాలని సూచించారు.రాబోయే రెండు మూడు రోజులలో వర్షాలు కురిసే ప్రభావం ఉన్నందున త్వరితగతిన రైతుల ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. పిల్లర్లు పేచీలు పెట్టకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు.కార్యక్రమంలోట ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,డి ఆర్ డి ఓ శేఖర్ తాహాసిల్దార్ రఘు,ఏపీఎం లక్ష్మీనారాయణ పలువురు అధికారులు పాల్గొన్నారు.



## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం బేషరతుగా కొనుగోలు చేయాలి

పేజీ 2లో

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన
# జాగ్రత్తలు తీసుకోవాలి

**ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి**
**సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ, ఆర్డీవో శేఖర్ రెడ్డి లు**
**తడిసిన ధాన్యమును కొనుగోలు చేయాలి : రైతుల వేడుకలు**



**చౌటుప్పల్, అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి )**

తుఫాన్ కారణంగా కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా పోసిన ధాన్యం రాశులు పూర్తిగా తడిసి పోయాయని, తడిసిన ధాన్యమును 20శాతం తేమ వరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఉన్నత అధికారులను కోరారు. చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను జిల్లా సివిల్ సప్లై మేనేజర్ హరి కృష్ణ, చౌటుప్పల్ ఆర్డిఓ వెలమ శేఖర్ రెడ్డి లు సందర్శించి తడిసిన ధాన్యమును పరిశీలించారు. రైతులతో, కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. గడిచిన ధా న్యమును ఆరబెట్టి తాము సూచించిన రైస్ మిల్లుల కు తరలించాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకు లకు అధికారులు సూచించారు. తాము పండించి న వరి ధాన్యం పూర్తిగా ...మిగతా 2లో



2 లో..

## ఏరియా ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన మహిళ మృతి

**వైద్యుల నిర్లక్ష్యమంటూ ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన**

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం బేషరతుగా కొనుగోలు చేయాలి

## నష్టపోయిన రైతుకు పరిహారం ఇవ్వాలి

## -మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

## రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా




**మిర్యాలగూడ,అక్టోబర్ 31, ( ప్రజాజ్యోతి ):**

మొంథా తుఫాను ప్రభావంతో తడిసిన ధాన్యాన్ని భేషరతుగా కొనుగోలు చేయాలని, నష్టపోయిన పంట పొలాలకు ఎకరాకు 30వేల రూపాయలు నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఆయన మాట్లాడుతూ తుఫాన్ వల్ల ఆయకట్టులో వరి,ఆయకట్టేత్తర భూములలో సాగు చేసిన పత్తి పంట కూడా పూర్తిగా ధ్వంసం అయిందని అన్నారు. ఐకెపి కేంద్రాల్లో తడిసి మొలకలు వచ్చిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించి సర్వే నిర్వహించి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించాలన్నారు. తుఫాను వల్ల రైతులకు తీరని అన్యాయం జరిగిందని అవేదన వ్యక్తం చేశారు. వేలాది రూపాయలు పెట్టుబడిన పెట్టీ పంటలు సాగు చేసుకుంటే ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతిని రైతులకు ఆర్థికంగా నష్టం తెచ్చిపెట్టిందన్నారు. సేకరించాలన్నారు.ఎకరానికి 30 వేల పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు ఆపదలో ఉంటే, ప్రభుత్వం ఎన్నికల ప్రచారాలలో ఉండటం తగదన్నారు. రైతుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయం లో డీఏవో శ్రీనివాస్ శర్మ కు అందజేశారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు,, పాల్వాయి రామ్ రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శిలు పోలేపల్లి గోవింద్ రెడ్డి, రవి నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పిల్లుట్ల సైదులు,గిరిజన సంఘం మండల అధ్యక్షుడు రవీందర్ నాయక్, సత్యనారాయణ, బదావత్ శీను, మోతిలాల్, రవి,మానేందర్, శేఖర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హరిత విప్లవాన్ని తెచ్చిన ఘనత ఇందిరాగాంధీదే

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు

## గుమ్ముల మోహన్ రెడ్డి

## మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

**నల్లగొండ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి)**

భారతదేశానికి హరిత విప్లవాన్ని తెచ్చిన ఘనత స్వర్గీయ ఇందిరాగాంధీకే దక్కుతుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు.శుక్రవారం నల్గొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ప్రధాని, స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యతో కలిసి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంకుల జాతీయం,20 సూత్రాల పథకం తదితర అనేక సంక్షేమ పథకాలతో పేదల జీవితాలలో వెలుగులు నింపిందన్నారు. ఇందిరాగాంధీ ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు మందడి శ్రీనివాస్ రెడ్డి, జూలకంటి శ్రీనివాస్,బొజ్జ శంకర్, కత్తుల కోటి, వజ్జ రమేష్ యాదవ్, ఇటికాల శ్రీనివాస్, గురిజ వెంకన్న గౌడ్, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, మామిడి కార్తీక్, గాలి నాగరాజు,జహంగీర్ బాబా, కంచర్ల ఆనంద్ రెడ్డి, వెంకన్న గౌడ్, పెరిక చిట్టి,బోడ ప్రభాకర్, కాశీరాం, ఆదిలక్ష్మి, చింతపల్లి గోపాల్,బైరు ప్రసాద్, పరశురాం,దాసరి విజయ్, పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి లో వైద్యం కోసం వచ్చిన మహిళ మృతి

## వైద్యుల నిర్లక్ష్యమంటూ ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన

మిర్యాలగూడ, అక్టోబర్ 31,( ప్రజాజ్యోతి ): ఉబ్బసం వ్యాధికి చికిత్స కోసం వచ్చిన మహిళ సకాలంలో వైద్యం అందక మృతి చెందిన సంఘటన శుక్రవారం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో జరిగింది. వైద్యుడి నిర్లక్ష్యం వలన మహిళ మృతి చెందిందంటూ ఆరోపిస్తూ మృతురాలి కుటుంబ సభ్యులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆస్పత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం ములకల కాల్వకు చెందిన నాగిళ్ల ఎంకమ్మ దగ్గు, జ్వరం,ఆయాసం తో చికిత్స నిమిత్తం తన కుమారుడు ప్రదీప్ ని తీసుకొని 8గంటల సమయంలో ఏరియా ఆసుపత్రికి వచ్చిందని, డ్యూటీ డాక్టర్ నెహ్రూ 9:30 గంటలకు డ్యూటీ నుంచి దిగిపోయేంతవరకు ఎంకమ్మకు ట్రీట్మెంట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశాడని ఆరోపించారు. దీంతో ఆమెకు ఆయాసం ఎక్కువైపోయి ఊపిరి ఆడని పరిస్థితుల్లో డ్యూటీ కి వచ్చిన డాక్టర్ ఫాతిమా ఆక్సిజన్ పెట్టాలంటూ సిబ్బందికి పురమాయించారని అయినప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడంతో ఆయాసం ఎక్కువయ్యి ఊపిరాడని పరిస్థితుల్లో ఉక్కిరి బిక్కిరి అవుతుండగా కుమారుడు వెళ్లి డాక్టర్కు పరిస్థితిని వివరించగా హడావుడిగా వచ్చిన డాక్టర్ ఫాతిమా ఆక్సిజన్ ఎందుకు పెట్టలేదు అంటూ సిబ్బందిని మందలించి, అప్పటికప్పుడు ఆక్సిజన్ పెట్టారన్నారు. అప్పటికే పరిస్థితి చేయి జారిపోవడంతో ఆక్సిజన్ పెట్టిన 15 నిమిషాలకే మహిళ చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో వైద్యం అందక వైద్యుల నిర్లక్ష్యం వల్లనే మహిళ మృతి చెందిందని డాక్టర్ పై సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. తల్లి మృతితో ఒంటరైన ప్రదీప్ ను ప్రభుత్వం ఆదుకోవాలని, నిరుపేదైన అతని కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని,ప్రభుత్వం ఉచిత చదువులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నియోజకవర్గ అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ, వెంకన్న, రాము, సోమయ్య, ఎల్లమ్మ, బుజ్జి, కవిత,ఏడుకొండలు రాంబాబు తదితరులు ఉన్నారు.

# నాంపల్లిలో జాతీయ ఐక్యత 2కే రన్ విజయవంతం



**నాంపల్లి,అక్టోబర్, 31(ప్రజా జ్యోతి):**

భారతదేశపు ఉక్కుమనిషి, దేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నాంపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ ఐక్యత దినోత్సవం 2కే రన్ ను స్థానిక ఎస్సై కే లింగారెడ్డి సమక్షంలో నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నుంచి చిట్టెంపహాడ్ వరకు పరుగు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లికార్జునరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, స్థానిక నాయకులు, పోలీస్ కానిస్టేబుల్, యువత, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

## సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ,

## ఆర్డీవో శేఖర్ రెడ్డి లు



## తడిసిన ధాన్యమును కొనుగోలు చేయాలి : రైతుల వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

మార్కెట్లో కుప్పలు గా పోయడం వల్ల కొనుగోలు జరగకపోవడంతో తుఫాన్ వల్ల పూర్తిగా తడిసిపోయాయని, తడిసిన ధాన్యము కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని అధికారులను రైతులు వేడుకున్నారు. రైతులకు నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అధికారులు రైతులకు భరోసా ఇచ్చారు. ధాన్యం కుప్పలపై తడవకుండా కవర్లు కప్పుకోవాలని వారు సూచించారు.
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఆర్ ఐ కె సుధాకర్ రావు, ఏఈఓ ఉమామహేశ్వరి, సంఘం కార్యదర్శి వై రమేష్, రైతులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్త సూదుల రామస్వామి మృతి బాధాకరం

### కార్యకర్త మృతుని కుటుంబానికి 5000 రూ ఆర్థిక సహాయం

### బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్



**అనంతగిరి : అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి )**

బిజెపి పార్టీ కార్యకర్త మృతి బాధాకరమని శుక్రవారం అనంతగిరి మండల పరిధిలోని వెంకట్రామపురం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త సూదుల రామస్వామి అకాల మరణంపై పార్టీ నాయకులు కుటుంబానికి పరామర్శించి ఈ సందర్భంగా కార్యకర్త మృతుడు రామస్వామి పార్టీకి చేసిన సేవలను గుర్తించి బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ ఆదేశానుసారం మృతుని కుటుంబానికి ఆర్థికంగా 5000, రూపాయలను అంజి యాదవ్ సోదరుడు బిజెపి పార్టీ నాయకులు వెంకటేష్ బాబు చేతుల మీదగా నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మృతుడు రామస్వామి కుటుంబానికి అన్ని విధాలుగా బిజెపి పార్టీ తరపున రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ ఆ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, జిల్లా నాయకులు వంగవీటి శ్రీనివాసరావు, కట్టుకోజు నాగేంద్ర చారి, నాయకులు సుంకర లింగారెడ్డి, పోతునూరు లింగయ్య, కంటూ వీరబాబు, బిజీగా రాంబాబు, సూదుల కరుణాకర్, కొరివి వీరబాబు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి పోలీసుల ఆధ్వర్యంలో అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల నుండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిర్వహించిన 2కె రన్‌ను ఎస్ఐ నవీన్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో చిన్నా,పెద్దా అనే తేడా లేకుండా రెవిన్యూ అధికారులు,స్థానికులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దినోత్సవం లేదా రాష్ట్రీయ ఏక్తా దివస్ జరుపుకుంటారని తెలిపారు. భారతదేశాన్ని ఐక్యంగా ఉంచడంలో ఆయన చేసిన కృషిని వివరించారు. దేశ రాజకీయ సమైక్యతకు ఆయన చేసిన అసమానమైన కృషికి గుర్తుగా ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలను నిర్వహిస్తోందన్నారు. స్వాతంత్ర్యం తర్వాత దాదాపు 560కి పైగా చిన్న రాజ్యాలను భారత దేశంలో విలీనం చేసి,దేశాన్ని ఏకం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారని,అందుకే ఆయనను భారతదేశపు ఉక్కు మనిషి అంటారని తెలిపారు. దేశ తొలి ఉప ప్రధానమంత్రిగా, హోంమంత్రిగా ఆయన చూపిన దార్శనికత,ధైర్యసాహసాలు నేటికీ స్ఫూర్తిదాయకమని ఆయన జయంతి సందర్భంగా ఈ రోజును జాతీయ ఐక్యతా దినోత్సవం గా అధికారికంగా జరుపుతోందని,మన దేశం ఎంత భిన్నంగా ఉన్నా భిన్నత్వంలో ఏకత్వం అనే స్ఫూర్తిని పెంచడమే దీని ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటనగేష్,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# కోతుల బెడదతో బెంబేలుతున్న ప్రజలు.!

### - బాబోయ్ కోతులు...

### - ఇళ్లలోకి చొరబడి వస్తువులు అపహరణ

**గుండాల అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతోంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గుంపులుగుంపులుగా బయలుదేరి ఇళ్లలోకి చొరబడి దాడులకు పాల్పడుతున్నాయి. ఇళ్ల దుకాణాలలో వస్తువులు, తినుబండారాలు, కూరగాయలను ఎత్తుకుపోతున్నాయి. అడ్డుకుంటే దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయి. ఇళ్ల తలుపులు తెరిచి ఉంటే వారి ఇల్లు గుల్ల



కూరగాయ చెట్లను సైతం వదలకుండా ధ్వంసం చేస్తున్నాయి.



అయినట్టే.. కోతుల భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు గుండాల మండలంలో కోతుల సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కోతుల నియంత్రణ కోసం చర్యలు చేపట్టాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు.

### ఇళ్లలోకి చొరబడి వస్తువులు అపహరణ..

అడవిలో జీవించవలసిన కోతులు ఊర్ల మీద పడుతున్నాయి అటవీ ప్రాంతాలు రోజురోజుకు తగ్గిపోవడం వాటికి అడవిలో ఆహారం లభించకపోవడంతో గ్రామాల్లోకి వస్తున్నాయి గుంపులు గుంపులుగా కాలనీలలో సంచరిస్తూ వీరంగం సృష్టిస్తున్నాయి ఇళ్లలో తయారు చేసుకున్న భోజనాలతో పాటు పప్పు దినుసులు పట్టుకెళ్తున్నాయి కిరాణా షాపులు పండ్ల దుకాణాలదారులు వీర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను షాపుల్లోనే వస్తువులకు రక్షణగా జాలీలను ఏర్పాటు చేసుకుంటున్నారు కోతుల బెడదతో వెంకటేశ్‌లు ధ్వంసం అవుతున్నాయి ఆరుబయట ఎండబెట్టిన పప్పు దినుసులు ఇతర ఆహార పదార్థాలను వదలటంలేదు ఇండ్లలో ఉన్న

### భయందోళనలో ప్రజలు..



కోతుల బెడద రోజురోజుకు ఎక్కువ కావడంతో మండల వాసులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇళ్లలో చొరబడి వీరంగం సృష్టిస్తున్న కోతులను తరిమే ప్రయత్నంలో అవి ప్రజలపై దాడులకు దిగుతున్నాయి.

### నియంత్రణ కోసం చర్యలు చేపట్టాలి..

మండలంలో కోతుల నియంత్రణకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని గుండాల ప్రజలు కోరుతున్నారు. కోతులను బందించి ఊరు నుంచి అటవీ ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. కోతుల వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తుందని వాటి నియంత్రణ కోసం చర్యలు తీసుకోవాలని కోతుల బారి నుంచి రక్షణ కల్పించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి కోతుల బెడద నుంచి విముక్తి చేయాలని కోరుతున్నారు.

# సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్

**నాంపల్లి,అక్టోబర్,31(ప్రజా జ్యోతి):**

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నల్లగొండ జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్లో మెడిసిన్ స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, తదుపరి ప్రతి దినము రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆసుపత్రి వైద్యాధికారులైన డాక్టర్ భవాని సాగర్, డాక్టర్ తరుణ్ లను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమతంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డిహెచ్ఎంవో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ రవి, డాక్టర్ కృష్ణకుమారి, ఆసుపత్రి సూపెర్వైజర్స్, ఎంఎల్ ఎచ్ పి లు, ఏ ఎన్ ఎం లు,ఇతర వైద్య సిబ్బంది ఉన్నారు.



### దేశ ఐక్యత సమగ్రత కోసమే రన్ ఫర్ యూనిటీ

**హాలియా,అక్టోబర్31(ప్రజా జ్యోతి)**

జాతీయ స్వేచ్ఛ కోసం పోరాడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గౌరవార్థం ఆయన జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవం జరుపుకుంటున్నామని హాలియా సీఐ.దేవి రెడ్డి సతీష్ రెడ్డి ఎస్ ఐ సాయి ప్రశాంత్ లు పేర్కొన్నారు. శుక్రవారం హాలియా పట్టణంలో 150 జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాలియా పట్టణంలో పాఠశాల విద్యార్థులు యువకులు చే బస్టాండ్ నుంచి ప్రధాన కూడలి వరకు రన్ ఫర్ యూనిటీ ర్యాలీని సీఐ సతీష్ రెడ్డి 2 కే రన్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశ సమగ్రతకు స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి 550 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి సర్దార్ పటేల్ అని కొనియాడారు. ఐక్యతను కాపాడుతూ ఆయన ఆశయాల దిశగా మనమందరం కృషి చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులచే జాతీయ ఐక్యత దినోత్సవం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు ఈ ఐక్యతా రన్ లో పాల్గొన్నారు.



# నూతన ఎమ్ పి డి ఓ ను సన్మానించిన బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సింగం లక్ష్మి నారాయణ

**నల్గొండ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 1 ఫలితాలలో ఉద్యోగం సాధించి నూతనంగా కనగల్ మండల ఎమ్ పి డి ఓ, గా బాధ్యతలు చేపట్టిన వేద రక్షితని శాలువతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపిన బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సింగం లక్ష్మి నారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాలలో ప్రజలకు మౌళిక వసతుల విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి అకాల వర్షాలకు దెబ్బతిన్న డ్రైనేజిలు,రోడ్లు మంచి నీటి కలుషితం వంటి వాటి పై మరమ్మతులు చేపట్టాలని కోరినారు. అదేవిదంగా అకాల వర్షాలకు పంట నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో కడారి లింగయ్య, సింగం



రవి, సింగం నాగరాజు పర్సనబోయిన శివ,చిత్రం ప్రవీణ్, పగిల్ల శివ, చిత్రం సాయి, పర్సనబోయిన రాజేష్ ౹ పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**పాలక వీడు, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో భారత దేశ మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 41వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, మార్కెట్ చైర్మన్ విజయలక్ష్మి నరసింహారావులచే వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచినా మహోన్నత నాయకురాలు ఇందిరా గాంధీ.అని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికీ బాటలు వేసిందని, ఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజు దేశ వ్యాప్తంగా వారి సేవలను, ఆ కుటుంబ చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటున్నామని ఆన్నారు. చరిత్రలో ఇందిరాగాంధీ, వారి కుటుంబం చేసిన సేవలు, అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్థాయని అన్నారు , ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

# ఘనంగా నేషనల్ యూనిటీ డే ర్యాలీ

**చింతలపాలెం, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)**

: చింతలపాలెం మండల కేంద్రంలో ఎస్సై ఎన్ సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం ర్యాలీని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన భారత ఐరన్ మాన్ సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ సర్దార్ 150 కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభ్ భాయి పటేల్ లాంటి మహానుభావులు దేశ చరిత్రలో చిరస్మరణీయులని. ఆయన నాయకత్వం వల్లే భారతదేశం ఏకీకృతమైందని. యువతరం ఆయన స్ఫూర్తితో ముందుకు సాగితేనే దేశ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ



సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర రావు, ఎంపీఓ భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, లకావత్ విజయ్, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు మోర్తాల వెంకట్ రెడ్డి, బీజేపీ నాయకులు కాటిబోయిన లింగరాజు, వెంకటేశ్వర్లు, ఉషోదయ విద్యాలయం కరస్పాండెంట్ ఏడుకొండలు, జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు నారాయణ రావు, గుజ్జుల నరేందర్ రెడ్డి, చింతిరాల సురేందర్, నిరుద్యోగ కన్వీనర్ నరసింహ, బీసీ సంఘం నాయకులు మహేష్‌తో పాటు అధికారులు, ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మాల్ లో లైఫ్ స్టార్ హాస్పిటల్ ప్రారంభం

**ముఖ్యఅతిథులుగా బాలునాయక్, బూర నర్సయ్య**

**చింతపల్లి సెప్టెంబర్ 31( ప్రజాజ్యోతి)**

నల్గొండ జిల్లా చింతపల్లి మండలం మాల్ పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన లైఫ్ స్టార్ హాస్పిటల్ నేడు ప్రారంభం కానుంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్ పలు నాయకులు పాల్గొంటున్నట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.నిరుపేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ హాస్పిటల్ ప్రారంభిస్తున్నట్లు డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.

# సూర్యాపేట జిల్లా కోదాడ మండలం చిమ్మిర్యాల గ్రామంలో కీర్తిశేషులు రావూరి రంగయ్య గారి నాలుగవ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం

**కోదాడ రూరల్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)**

గ్రామపంచాయతీకి 50 ఎల్ఈడి వీధిలైట్లు గ్రామ కార్యదర్శి కి అందించడం జరిగింది. ప్రతి సంవత్సరం రావూరి రంగయ్య గారి జ్ఞాపకార్థం వివిధ రకాల స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. మునుముందు కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు అందించనున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు రావురి లక్ష్మీ రావురి రాజేందర్ కొత్త గురవయ్య అప్పారావు వీరప్రసాద్ రావూరి వీరబాబు మరియు గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.....



# భారీ వర్షానికి నష్టపోయిన పంటలను పరిశీలించిన ఏఓ

**నాంపల్లి, అక్టోబర్, 31(ప్రజాజ్యోతి):**

మొంథా తుఫాన్ ప్రభావంతో భారీగా కురిసిన వర్షాలకు నాంపల్లి మండలంలో నష్టపోయిన పంటలను మండల వ్యవసాయ అధికారి బండారు శివ పరిశీలించారు. మండల వ్యాప్తంగా 925 ఎకరాల్లో వరి,1350 ఎకరాల్లో పత్తి పంటలకు మొత్తం 2275 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్టు ఆయన తెలిపారు. మండలంలోని వడ్డేపల్లి, నాంపల్లి, దామెర, మల్లపురాజుపల్లి, టీపి గౌరారం, గట్లమల్లేపల్లి గ్రామాలలో వర్షాలకు నష్టపోయిన పంటలను ఆయన పరిశీలించి, రైతుల నుంచి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్ష ఉధృతి ప్రభావం వల్ల సాగుచేసిన పంటలు పూర్తిగా నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం కింద ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఈఓలు జగన్ ,రమేష్, సాయికుమార్, జయంతి, ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.





# దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరా గాంధీ



**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి) : దిగవంగత ప్రధాని ఇందిరాగాంధీ దేశం కోసం తన ప్రాణాలని అర్పించిందని కాంగ్రెస్ నేతలు కొనియాడారు. శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఇందిరాగాంధీ 41వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పలువురు కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం, పేదల కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. బ్యాంకుల జాతీయకరణ, భూ సంస్కరణలు వంటి గొప్ప కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఆమె పేద ప్రజల కోసం చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బంధువుల బాలకృష్ణ, డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్, డిసిసిబి మాజీ డైరెక్టర్ ఏర్పుల సుదర్శన్, నాయకులు ఉప్పల నాగరాజు, చిలువేరు కృష్ణ, రత్తిపల్లి యాదయ్య, అందే యాదయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, గునిగంటి రాజు, బద్దుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## - తహశీల్దార్ సరిత

**మునగాల మునగాల అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):%-**

%రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ పొందాలని తహశీల్దార్ సరిత, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్ లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముకుందా పురం గ్రామంలో మునగాల ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన రైతులు ఒక సంఘంగా ఏర్పడి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ధాన్యం కొనుగోలు కేంద్రంను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సెంటర్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధన మేరకు ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు అమ్ముకొని మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, ఏవో రాజు, ఏఈఓ మహిత, ఆర్ఐ. రామారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలే సామేలు, ఓరుగంటి రవి, కిషన్ సెల్ మండల అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, ముసుకుల సైదిరెడ్డి, రణబోతు వీరారెడ్డి, మోహన్ రెడ్డి, సెంటర్ నిర్వాహకులు అజయ్ కుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు.



# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

## కాపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకుంటేనే పత్తి కొనుగోలు

## మూడుసార్లు రిజెక్ట్ చేస్తే రైతు బ్లాక్ లిస్ట్ లో

## తేమ శాతం 12 లోపు ఉంటేనే మద్దతు ధర



**చింతలపాలెం, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):**

చింతలపాలెం మండల కేంద్రంలోని భారతమ్మ కాటన్ మిల్లులో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో శ్రీనివాసులు,హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ ముఖ్య అతిథులుగా హాజరై సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు పత్తిని సకాలంలో సీసీ కేంద్రాలకు తీసుకురావాలని, ప్రభుత్వం మార్కెట్ వ్యవస్థను పారదర్శకంగా కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటోందని అన్నారు. అనంతరం హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్ మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర లభించేలా చూస్తామని, రైతులని ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. పత్తి కొనుగోళ్లలో అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. బయ్యర్ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు కాపాస్ కిసాన్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకుని స్లాట్ బుక్ చేసుకొని పత్తి కొనుగోలు కేంద్రానికి రావాలని సూచించారు. మూడు సార్లు స్లాట్ బుక్ చేసి, తేమ శాతం వల్ల పత్తి రిజెక్ట్ చేసిన లేదా పత్తి కొనుగోలు కేంద్రానికి రాకపోయినా ఆ రైతు బ్లాక్ లిస్ట్ లో చేరుతాడని తర్వాత పత్తి కొనుగోలుకు స్లాట్ బుక్ కాదని తెలిపారు. తేమ శాతం 12% లోపు ఉండేలా పత్తిని ఆరబెట్టి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి శశాంక్, డీసీసీబీ డైరెక్టర్ వేములూరి రంగాచారి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, లకావత్ సైదులు, లాకు, విజయ్, రవీందర్, తావూరియ, రాంకోటి రెడ్డి, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు లింగరాజు, ఏఎంసీ సెక్రటరీలు, రైతులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన ప్రతి ఎకరానికి 20 వేలు ఇవ్వాలి




**బిఆర్ఎస్ యువజన నాయకుడు పెరుమాళ్ళ సతీష్**

**పాలక వీడు, అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి):**

ప్రభుత్వం వెంటనే రైతులకు పంట నష్టం కింద ఎకరానికి 20 వేల రూపాయలను ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు. శుక్రవారం రోజు పాలకీడు మండల కేంద్రంలో మొంథ తుఫాను వల్ల భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతుల పొలాలను సందర్శించి రైతులకు ధైర్యం చెప్పారు. ఆరు కాలం ఎంతో కష్టపడి పండించిన పంటలు నీటిపాలు కావడంతో రాష్ట్రంలోని రైతుల బాధలు మిన్నంటుతున్నాయి. పంటకు పెట్టిన పెట్టుబడులు కూడా పంట నుండి వచ్చే పరిస్థితి ఎక్కడ కూడా కనబడటం లేదు అని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రతి ఎకరాకు 20వేల రూపాయల చొప్పున వెంటనే నష్టపరిహారం ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ నుండి డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టం ప్రకటించకపోతే మా బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన తప్పకుండా పోరాడుతుందని హెచ్చరించాడు. ఇట్టి కార్యక్రమంలో మంద నాగయ్య, నాగిరెడ్డి, వీరబాబు, కరుణాకర్ ,సిద్దు, వీరబాబు యాహెూన్ , అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# ఊట్కూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు 25 డ్యూయల్ డెస్క్‌టాప్,5బెంచీలు అందజేత

**నిడమనూరు, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):**

ఊట్కూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల కోసం 25 డ్యూయల్ డెస్క్‌టాప్ బెంచీలు,5 టేబుల్స్ స్థానిక ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి సహకారంతో రూ. 1,50,000 లు సిఎస్ఆర్ నిధులు ,నాట్కో ఫౌండేషన్ హైదరాబాద్ వారు పాఠశాల విద్యార్థులుకు నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధులు ,నాట్కో ఫౌండేషన్ హైదరాబాద్ వారు పాఠశాల విద్యార్థులుకు అందజేయడం హర్షణీయం. ఈ కార్యక్రమంలో నిడమానూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంఈవో లావురి వెంకన్న, మాజీ జెడ్పీటిసి రామేశ్వరి మట్టారెడ్డి ,మాజీ సర్పంచ్ కృష్ణయ్య , విజయ్ కుమార్, హెడ్ మాస్టర్ శ్రీధర్, నర్సింగ్ శ్రీను , బొల్లేపల్లి జానయ్య, ఉపాధ్యాయులు కంచి సైదులు ,సుదర్శన్, అర్షియ శ్రీవల్లి ,గీత, రమాదేవి సైదులు ,మేరెడ్డి వెంకట్ రమణ ,నర్సింగ్ జనయ్య, సైదులు,నర్సింగ్ రవి,బొల్లెపల్లి రమేష్, ఎలిజాల జానయ్య ,తదితరులు ,పాల్గొన్నారు.



# కొండమల్లేపల్లి ఏ.బీ.వీ.పీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం

## పెండింగ్ లో ఉన్న ? 8500కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి



కొండమల్లేపల్లి,అక్టోబర్ 31, (ప్రజా జ్యోతి): ఏబీవీపీ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి నగరంలో భిక్షాటన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని . పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా. ఫీజు రీయింబర్స్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుంది. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 8500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చేపూరి కార్తీక్, దినేష్, విక్రమ్, చందు, వంశీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షాన ఏఐటీయూసీ పోరాటం చేస్తుంది

### ఘనంగా ఏఐటియుసి 106 వ ఆవిర్భావ దినోత్సవం

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి) : నిరంతరం కార్మికుల పక్షాన ఏఐటీయూసీ పోరాటం చేస్తున్నదని ఏఐటిసి మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు అంజయ్య అన్నారు.



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శుక్రవారం ఏఐటీయూసీ 106 వ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో నిరంతరం కార్మికులు ఉద్యోగుల పక్షాన గత 106 సంవత్సరాలుగా ఏఐటియుసి పోరాటం చేస్తున్నదని తెలిపారు. కార్మికులు సాధించుకున్న ఎన్నో చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎత్తివేస్తున్నదని విమర్శించారు. అనేక నల్ల చట్టాలను తీసుకువచ్చి కార్మికులకు ఉద్యోగులకు తీరని అన్యాయం చేస్తున్నదని విమర్శించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మరిన్ని కార్మిక పోరాటాలను నిర్వహించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. అందుకు కార్మికులంతా ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చన గౌని గాలయ్య యాదవ్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కలకొండ సంజీవ, ఏఐటిసి మండల అధ్యక్షుడు దుబ్బాక సంజీవ, జనగాం శంకరయ్య, గోల్లూరు సత్యనారాయణ, మంచాల గాలయ్య, వర్ధన్ నరసింహ, సింగపంగ రమేష్, చిలువేరు అంజయ్య, పల్లె మల్లారెడ్డి, పందుల యాదగిరి పాల్గొన్నారు.

# కుర్రారం చెరువు కట్టకు బుంగ పడడంతో ఆందోళన చెందుతున్న రైతులు.

రాజపేట, అక్టోబర్ 31, (ప్రజా జ్యోతి)

రాజాపేట మండలం కుర్రారం చెరువు కట్టకు బుంగ పడింది. పరిసర రైతులు ఇట్టి విషయాన్ని శుక్రవారం సాయంత్రం గమనించారు. దీంతో ఆందోళన చెందుతున్న రైతులు ప్రజలు ఐబీ అధికారులకు సమాచారం ఇచ్చారు. శనివారం ఉదయం చెరువు కట్టకు వద్దకు రైతులందరూ వచ్చి బుంగను పూడ్చేయాలని సోషల్ మీడియా ద్వారా ఫోన్లో ద్వారా ప్రచారం చేశారు. 15 సంవత్సరాల క్రితం ఇదే తీర్లో చెరువు కట్ట కు బుంగపడి కట్ట తెగిపోవడంతో



చెరువులోని నీరంతా పల్లపు ప్రాంతానికి వెళ్లడం అనేక ఆస్తి నష్టం జరిగింది. నియోజకవర్గంలోనే అతిపెద్ద దైన కుర్రారం చెరువు నీటితో పూర్తిగా నిండి అలుగు పారుతుండడంతో రైతులు కట్ట పరిస్థితి పట్ల ఆందోళన చెందుతున్నారు.

# కేంద్ర హోంశాఖ మంత్రి, డిఆర్డిఎల్ అధికారీ, అంకతి రాజును అభినందించారు.

### డిఆర్డిఎల్ ల్యాబ్ డైరెక్టర్ గా అంకతి రాజు...

### మొదటిసారిగా తెలంగాణ వ్యక్తికి దక్కిన గౌరవం.....

రాజాపేట, అక్టోబర్ 31, (ప్రజా జ్యోతి)

రాజపేట మండల కేంద్రానికి చెందిన అంకతి రాజు హైదరాబాద్ డిఆర్డిఎల్ ల్యాబ్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్, డిఆర్డిఎల్ అధికారి లు అభినందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రానికి చెందిన అంకతిరాజు సామాన్య రైతు కుటుంబంలో జన్మించి రాజపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి, తెలంగాణ రాష్ట్రంలోనే ఎవరికి దక్కని అరుదైన గౌరవం పొందారు. దీంతో రాజపేట పట్టణ మండల ప్రజలు అన్ని పార్టీల నాయకులు, పెరిక కుల సంఘం అంకతి రాజును ప్రత్యేకంగా అభినందించారు.



# రాజాపేట ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు.

రాజాపేట, అక్టోబర్ 31, (ప్రజా జ్యోతి) మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ ఆశయ సాధన గరీబీ హఠావో కోసం ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ కోరారు. శుక్రవారం రాజపేట మండల కేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిర్రు లవన్, పొట్టబత్తిని వెంకటేశం, ఆదెపు గణేష్, పిండి కూర మహేష్, నాగపురి నాగరాజు, సగ్గు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



# రక్తదాన శిబిరాలు

గుండాల అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):



పోలీస్ అమరవీరుల దినోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖ తరపున నిర్వహించిన రక్తదాన శిబిరాలకు మంచి స్పందన లభించింది యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట లోగల లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ఈ శిబిరాన్ని జిల్లా స్థాయి అధికారులు ప్రారంభించారు ఈ సందర్భంగా గుండాల ఎస్సై తేజం రెడ్డి మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు ఒకపక్క శాంతి భద్రతల పరిరక్షణ వంటి కీలకమైన విధులను నిర్వహిస్తూ మరోపక్క మనుషులను ఆదుకునే రక్తదానాన్ని పోలీసులు పెద్ద ఎత్తున నిర్వహించడం వారికి సమాజం పట్ల ఉన్న బాధ్యతను తెలియజేస్తుందని చెప్పారు ఈ సందర్భంగా రక్తదానం చేసిన పోలీసులతో పాటు సాధారణ పౌరులకు ఆయన పండ్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో గుండాల ఎస్సై తేజం రెడ్డి పోలీస్ సిబ్బంది ప్రశాంత్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి ఇతర మండలాల పోలీసు సిబ్బంది, ఈరక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది.

# ఏకతా దివస్ పురస్కరించుకొని 2కె రన్

**పాలకీడు, అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి ):**




పాలకీడు మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ పేరుతో 2 కె రన్ నిర్వహించటం జరిగింది. పట్టణ ఎస్ఐ ఆర్ కోటేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, దేశ ఐక్యతకు ప్రతీక అయిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఏక్తా దివాస్ వేడుకలను పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరిగింది. జాతీయ సమైక్యతను చాటిచెప్పేలా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని పట్టణ పోలీసు విభాగం లో ప్రతిష్టాత్మకంగా చేపట్టినారు. శుక్రవారం రోజు ఉదయం ఏడు గంటల కు పోలీస్ స్టేషన్ నుండి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం కొనసాగించారు. పట్టణ ప్రజలందరూ యువతీ, యువకులు, పెద్దలు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తో కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మండల ఎంఈఓ ఇంజమూరి కాటయ్య సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర భారతదేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారని, వందలాదిమంది స్వదేశీ స్థానాలను దేశంలో విలీనం చేసి దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన ఎంతో కృషి చేశారు. పటేల్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని దేశభక్తికి, త్యాగానికి, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనం అని కొనియాడారు. ప్రజలందరూ ఐక్యంగా ఉండాలనేది ఆయన ఆశయం, అది నేటికీ మనందరికీ స్ఫూర్తిదాయకం అని తెలిపారు. సర్దార్ పటేల్ ఆశయాలను స్మరించుకుంటూ మన దేశ సమగ్రతను, ఐక్యతను పెంపొందించుకోవాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందని ఆయన గుర్తు చేసుకున్నారు.

# నడిగూడెంలో జాతీయ ఏకతా దినోత్సవం వేడుకలు.

**నడిగూడెం, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి:**




?భారతదేశ ఉక్కు మనిషి,తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నడిగూడెం మండల కేంద్రంలో శుక్రవారం జాతీయ ఏకతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) వేడుకలను ఘనంగా నిర్వహించారు.పటేల్ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు పిలుపు మేరకు నడిగూడెం పోలీస్ వారు నిర్వహించిన ఏక్తా పరుగులో యువతి, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.దేశ సమైక్యత కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలల విద్యార్థులతో ఐక్యతకు నిదర్శనంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎంపీడీవో మల్సూర్ నాయక్,ఎస్సై జి అజయ్ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ నాయక్, ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు,యువతీ, యువకులు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల,విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

**వలిగొండ అక్టోబర్ 31(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జహంగీర్ అన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి వరద నీటిలో కొట్టుకుపోయిన ధాన్యం రైతుల్ని శుక్రవారం వారు పాల్గొని ధాన్యాన్ని పరిశీలించి,మాట్లాడుతూ నష్ట పోయిన రైతులను పరామర్శించడానికే పరిమితం కాకుండా నష్ట పరిహారం అందించాలనీ అన్నారు.ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం వెంటనే వీడాలని తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు. కౌలు రైతు తమ పంటలు అమ్ముకున్నప్పుడు భూ యజమాని పాస్ పుస్తకాలు ఇస్తే సరిపోయేదని నేడు వారితో తమకు ధ్రువీకరణ తీసుకురావాలనడం వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు.స్థానిక మార్కెట్లో వరద నీరు పోవడానికి డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో పాటు ప్రహరీ గోడను కూల్చేయడం వల్ల అనేకమంది రైతుల ధాన్యం పక్కనే ఉన్న భీమ లింగం కాలువలోకి కొట్టుకుపోయిందని, రైతులకు లక్షలాది రూపాయల నష్టం వాటిలిందని స్థానిక ఎమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్ మండల స్థాయి అధికారులు పరిశీలన చేసిన రైతులను ఆదుకునే చర్యలను చేపట్టలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు, సిర్పంగి స్వామి, కూర శ్రీనివాస్, దుబ్బ లింగ%శీ%, కొండూరు సత్తయ్య,గూడూరు బుచ్చిరెడ్డి, పల్సం స్వామి,నానాచర్ల రమేష్, రైతులు గంగాధరి రాములు,మనుకుంట్ల సుశీల, పబ్బు కర్ణాకర్, మల్గ నరేష్అనూష, ఆవుల నరేష్, మోటే స్వాతి,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు సహాయం చేసిన ఈ యల్ వి భాస్కర్ పౌండేషన్



**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి) : ఆర్థికంగా వెనుకబడిన పేదలకు మందులను సహాయం చేస్తూ ఈ ఎల్ బి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు తమ దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని వడ్డేపల్లి లింగమ్మ, కంకణాల గూడెం గ్రామానికి చెందిన సిరిపంగి నరసమ్మ లు అనారోగ్యంతో బాధపడుతూ మందులు కొనుగోలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. విషయము తెలుసుకున్న ఈ యల్ బి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ కల బృందం సభ్యులను పంపించి శుక్రవారం వీరిద్దరికీ మందులను కొనుగోలు చేసి ఇచ్చారు. మందులు కొనుగోలు చేసి ఇచ్చినందుకు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు బండమీది కిరణ్, ఓర్సు విజయ్, వెలిజాల శ్రీను, పట్నం బాలకృష్ణ, మహేష్, జనగాం సతీష్, శంకర్, బద్దం రాజు, కడారి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించిన ఎస్ఐ దగ్గుల క్రాంతికుమార్

**నార్కట్ పల్లి, అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి ):**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 15వ జయంతి సందర్భంగా..రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ దగ్గుల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ..సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశంలో 562 సంస్థానంలో ముందుండి ఏకం చేయడంలో ముందుండి భారతదేశాన్ని ఒకే తాటి మీదికి తెచ్చి ఏకం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కే దక్కుతుందన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిని దేశం మొత్తం స్మరించుకోవాలని అన్నారు. స్థానిక బస్టాండ్ కేంద్రం నుండి నల్గొండ చౌరస్తా వరకు రన్ ఫర్ యూనిటీ ర్యాలీని పోలీస్ సిబ్బంది, పాఠశాల, కళాశాల విద్యార్థులు,యువకులు, నాయకులు తో కలిసి 50 మీటర్ల జాతీయ జెండాను స్కూల్ విద్యార్థులతో రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు , జర్నలిస్టులు తిరుమల్, చెరుకుపల్లి శాంత్ కుమార్, పురం సంతోష్ కుమార్, జేరిపోతల భరత్ గౌడ్, చింత సైదులు, ఆర్టీసీ కానిస్టేబుల్ సతీష్, మాదాస్ నరసింహ, బోడ శంకర్ , పందిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పటేల్ ఉక్కు సంకల్పానికి గురుతుగా రన్ ఫర్ యూనిటీ, 2కె రన్ ప్రారంభించిన డిఎస్పీ







**మిర్యాలగూడ, అక్టోబర్ 31,( ప్రజాజ్యోతి ):**

ప్రజల్లో ఐకమత్యాన్ని చాటేందుకు ఏక్తా దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ డిఎస్పి కె రాజశేఖర్ రాజు అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పలుచోట్ల రన్ ఫర్ యూనిటీ 2కె రన్ నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలో టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన2కె రన్ ను డిఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో అవంతిపురం లో, వాడపల్లి పోలీసుల ఆధ్వర్యంలో దామరచర్ల మండల కేంద్రంలో 2కె రన్ కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువత, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఐక్యతను చాటారు. ఈ స్వాతంత్ర్య సమరయోధుడు, స్వతంత్ర భారత మొట్టమొదటి హెూం శాఖ మంత్రి అయినా సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశంలో ఐక్యతను చాటేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఉక్కు సంకల్పం నేటి యువతకు స్ఫూర్తి కావాలన్నారు. ఈకార్యక్రమంలో సిఐలు పి ఎన్ డి ప్రసాద్, సోమ నరసయ్య,నాగభూషణరావు, ఎస్సైలు రాంబాబు, లక్ష్మయ్య, సైదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది, నాయకులు ఉన్నారు.

# శ్రీ మత్స్యగిరి ఆలయంలో విశేష పూజలు



**వలిగొండ అక్టోబర్ 31(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా శుక్రవారం రోజున సాయంత్రం శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, భగవదనుజ్ఞ, శ్రీ విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, రక్షాబంధనం,ఋత్విక్ వరణము, మృత్సంగ్రహణము, అంకురార్పణ,ధ్వజపట అధివాసము నివేదన తీర్థప్రసాద వితరణ శాస్త్రోక్తంగా మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వహించి నట్లు ఆలయ కమిటీ చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల, అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరిసంగం నాయకుల విస్తృతస్థాయి సమావేశం



**చింతపల్లి అక్టోబర్ 31(ప్రజాజ్యోతి)**

చింతపల్లి మండలంలోని నూతన కమిటీల ఏర్పాటు కోసం శుక్రవారం కుమ్మరి సంగం విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల నుండి కుమ్మరి సంగం నాయకులు పాల్గొన్నారు. కుమ్మరులు ఆర్థికంగా,రాజకీయంగా సామాజికంగా ఏవిదంగా అభివృద్ధి చెందాలో కుమ్మరుల అవగాహన కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నూతన కమిటీల ఏర్పాటు చేయడం కోసమే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు పలువురు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంగం నడుగుడి జయంతి రావు నాయకత్వంలో రాష్ట్ర నాయకుల సూచనల మేరకు కుర్మేడు గ్రామంలో జిల్లా మొట్టమొదటి కన్వీనర్, కో కన్వీనర్ల నియమకాలు జరిగినట్లు తెలిపారు. జిల్లా కన్వీనర్ రాధారపు భిక్షపతి,కో కన్వీనర్ గంగాధర వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో చింతపల్లి మండల కన్వీనర్ గా సిలివేరు జంగయ్య,కో కన్వీనర్లుగా సిరసనవాడ మల్లయ్య,గుమ్మడవెల్లి సత్యనారాయణ,మిడిదొడ్డి సాయి లను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ రాధారపు భిక్షపతి మాట్లాడుతు నేటినుండి జిల్లాలోని 33 మండలాల్లో ఉన్న 869 గ్రామాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈరోజు మొదలైన చైతన్య రథం ద్వారా ప్రతి గ్రామన తిరుగుతూ కుమ్మర్లను చైతన్య పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ నియోజకవర్గ ఇంచార్జి నిమ్మనగోటి శ్యామ్ ప్రసాద్,మునుగోడు ఇంచార్జి సిలివేరు సత్తయ్య,దేవరకొండ ఇంచార్జి తోటపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# దేవలమ్మ నాగారంలో చిరుత సంచారం,

## భయాందోళనలో ప్రజలు

## చిరుత ఆచూకీ కోసం గాలిస్తున్న పోలీసులు, ఫారెస్ట్ అధికారులు

**చౌటుప్పల్, అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామ పరిసరాలలో చిరుతపులి సంచరిస్తున్నట్లుగా గ్రామస్థులు తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఊరికి ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతంలోకి వెళ్లిన



కొందరులు యువకులకు చిరుత కనిపించడంతో వారు గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భయాందోళనకు గురయ్యారు. రాచకొండ అటవీ ప్రాంతం గ్రామానికి సమీపంలో ఉండడంతో పులులు, ఇతర జంతువులు అటవీ ప్రాంతంలో తిరిగే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు, పోలీస్ లు, సిబ్బంది వెంటనే దేవలమ్మ నాగారం గ్రామానికి చేరుకొని, చిరుత సంచరించిన ప్రదేశాలను పరిశీలిస్తున్నారు. గ్రామస్తులు చెబుతున్నట్లుగా వారికి కనిపించింది చిరుతనేనా లేక హైనా నా అనే కోణంలో వాస్తవాలను తెలుసుకునేందుకు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఆనవాళ్ళ కోసం గాలింపు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# అకాల వర్షం... అపార నష్టం...

**అనంతగిరి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)**



మొంథా తుఫాన్ వర్షాల ధాటికి పొలాలన్నీ నీట మునగడంతో రైతులు కష్టించి పండించిన వరి ధాన్యం నేల పాలయ్యింది. మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలోని తునం సాయితేజ రైతు తీవ్రంగా నష్టపోయారు. 3ఎకరాల వరి ధాన్యం పూర్తిగా నీటపాలైంది. కళ్లెదుటే ఆరుగాలం శ్రమ నీటిపాలు కావడంతో ఆ రైతు బోరున విలపించారు. పెట్టుబడి కూడా దక్కే పరిస్థితి లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షంతో పాటు బలంగా వీచిన గాలుల కారణంగా కోయడానికి సిద్ధంగా ఉన్న వరి పంట నేలకొరిగింది. పొలాల్లో రోజుల తరబడి వరద నీరు నిలిచిపోతే వరి గింజలు మొలకెత్తే అవకాశం ఉందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మొలకెత్తిన ధాన్యం పూర్తిగా పనికిరాకుండా పోవడంతో కోయడానికి కూడా వరి కంకులు వీలుగా ఉండవని పేర్కొంటున్నారు. వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు పొలాల్లో సర్వే నిర్వహించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందించాలని రైతులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**వలిగొండ అక్టోబర్ 31(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని వెల్వర్తిలో, రెడ్లరెపాకలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి తొందరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. రెడ్లరేపాక అంగన్వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలించి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మొగిలిపాకలో అండర్ డ్రైనేజీ సమస్యను గ్రామస్థుల కోరిక మేరకు అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏ ఈ సందీప్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మత్స్యగిరి, నరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నేరస్థులపై ప్రత్యేక నిఘా

## గరిడేపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ

## సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ గౌడ్



**గరిడేపల్లి, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):**

నేరస్తులపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు సూర్యాపేట ఎస్పీ నరసింహ గౌడ్ తెలిపారు.వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.సిఐ చరమందరాజు,ఎస్ఐ నరేష్,పోలీస్ సిబ్బంది చేత గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రిసెప్షన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ రికార్డులను పరిశీలించి సీడీ ఫైల్స్,వివిధ రికార్డ్‌లు సక్రమంగా ఉన్నాయని ఎస్ఐ నరేష్ ను ప్రశంసించారు.రోడ్డు ప్రమాదాలు,దోపిడీ దొంగతనాల నివారణలో అంతేకాకుండా అల్లర్లు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేటటువంటి కేసుల నివారణలో ముందంజలో ఉన్నామన్నారు.గ్రామాల్లో ప్రజలకు విలేజ్ పోలీస్ ఆఫీసర్లుగా ఉన్న కానిస్టేబుళ్లు ఏమైనా సమస్యలు ఉంటే ఎస్ఐ తెలియజేయాలని సూచించారు. గత రెండు సంవత్సరాలతో పోలిస్తే పోలీసులు ఈ సంవత్సరం మంచి ప్రభావం చూపారన్నారు.పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు పరిశీలించి అందులోని వాస్తవాలను వెలికి తీసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.సైబర్ నేరాలపై గంజాయి,మత్తు పదార్థాలపై మారుమూల గ్రామాల్లో అవగాహన తీసుకురావడం కోసం పోలీస్ ప్రజా భరోసా అనే కార్యక్రమాలను తీసుకొచ్చామని అన్నారు.మండల కేంద్రంలో 57 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ సిఐ చరమందరాజు, స్పెషల్ బ్రాంచ్ సిఐ రామారావు,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు,ఎస్ఐ చలికంటి నరేష్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దత్తత అధికారికంగా పొందండి... అడ్డదారులు తొక్కితే శిక్ష తప్పదు

## ప్రభుత్వం దత్తత విధానాన్ని సులభతరం చేసింది

## – సిడిపిఓ ఆర్ మమత



**మిర్యాలగూడ, అక్టోబర్ 31,( ప్రజాజ్యోతి ):**

దత్తత కార్యక్రమాన్ని ప్రభుత్వం సులభతరం చేసిందని, అవగాహనతో దత్తత కార్యక్రమాన్ని అధికారికంగా పొందాలని అడ్డదారులతో శిక్ష తప్పదని అన్నారు సిడిపిఓ రేఖల మమత. శుక్రవారం మిర్యాలగూడ (యు) ప్రాజెక్టు పరిధిలోని సీతారాంపురం సెక్టర్ నందిపాడు అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలను దత్తత తీసుకోవాలను కుంటే ప్రభుత్వమే చట్టబద్ధంగా దత్తత ఇస్తుందన్నారు. కొన్ని నిబంధనలు సవరించి దత్తత కార్యక్రమాన్ని ప్రభుత్వం సులభతరం చేసిందన్నారు. కానీ ఈ విషయం తెలియక కొంతమంది మధ్య దళారుల మాటలు నమ్మి గుట్టుచప్పుడు కాకుండా దత్తత కరెక్ట్ కలపాలు చేస్తూ అధికారులకు చిక్కి శిక్షల పాలవుతున్నారని అన్నారు. అంగన్వాడి పరిధిలోని టీచర్లు ఎప్పటికప్పుడు లబ్ధిదారుల గృహాలను సందర్శిస్తూ గర్భిణీలు వారి సంతానంపై నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రస్తుత అంగన్వాడీ కేంద్ర పరిధి నుండి మరోచోటికి వెళ్లే గర్భిణీలపై కూడా అక్కడి అంగన్వాడీ కేంద్రాలకు సమాచారం అందించి పర్యవేక్షణ చేయాలన్నారు. అక్రమ దత్తత, శిశు విక్రయాలు, లింగ నిర్ధారణ పరీక్షలు తదితర చర్యలు జరగకుండా అంగన్వాడి సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు. డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారి వెంకన్న మాట్లాడుతూ దత్తత కార్యక్రమం పై అంగన్వాడీ టీచర్లకు వివరించారు. ఈ విషయంపై అంగన్వాడీ టీచర్లు ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ పద్మ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ మెంబర్ వి రమణి, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# పోచంపల్లి పోలీసులు 2కే రన్

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)**

స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్
జయంతిన జాతీయ సమగ్రత దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థులతో కలిసి 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్ నాయక్ , హెడ్ కానిస్టేబుల్ ధనుంజయ గౌడ్, , శ్రీనివాస్ గౌడ్, కానిస్టేబుల్ స్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కిరణ్ యాదవ్, అనుష, కాలేజీ ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.



# పత్తి లో రా రాజు విత్తనం సఫల కంపెనీ వారి ఆజేయ





**చండూరు అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)**

నాణ్యమైన పత్తి విత్తనాలలో సఫల కంపెనీ వారి ఆజేయ అనే విత్తనం చండూరు మండలం కస్తాల గ్రామం లోని నాతల విజయ్ అనే రైతు 3 ఎకరాలకు పెట్టడం జరిగింది. ఇప్పటివరకు 10 క్వింటాల్ పత్తి తీసినారు.ఇంకా చెట్టుకు 10 కాయలు 20 ఊడలు ఉన్నాయి. అంటే సగటున పూర్తి క్రాప్ పత్తి తీస్తే 3 ఎకరాలు కలిసి 50 క్వింటాల్ వరకు రావొచ్చని రైతు చెప్తున్నాడు.అందుకే రైతులు నాణ్యమైన పత్తి విత్తనాలను సాగు చేయాలని సఫలా కంపెనీ వాలు తెలియచేశారు. ఈ రైతు సమావేశంలో కస్తాల గ్రామం రైతులు సాయి లక్ష్మీ గణపతి అగ్రిబజార్ చండూరు యజమాని గంట శ్రీనివాస్ రెడ్డి కంపెనీ ఎంప్లాయ్ తదితరులు పాల్గొనారు.

# పోచంపల్లిలో జాతీయ ఐక్యత దినోత్సవం

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)**

స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించారు. అలాగే తెలంగాణలో నిజాం ఆకృత్యాలకు చరమగీతం పాడి, ఈ ప్రాంతానికి స్వేచ్ఛను ప్రసాదించిన ఆ మహనీయుడికి ఘనంగా నివాళిలు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పోచంపల్లి మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు డబ్బికారి సాయిష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లెకాడి బసవయ్య, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు చెరుకు వెంకటేశ్, జిల్లా కిషోర్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ ముద్దం హరీష్, సీనియర్ నాయకులు గోదాసు లింగస్వామి, టౌన్ మండల అధ్యక్షురాలు బండిరాల సుశీల, సీత లక్ష్మయ్య, వంకమామిడి బూత్ అధ్యక్షులు గోధుమ కొండ నాగార్జున, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు కేతావత్ లింగం, పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పటేల్ కలలు సాకారం కోసమే సమైక్యత పరుగు

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కె రన్

## ఎస్ ఐ చలికంటి నరేష్

**గరిడేపల్లి,అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):**

పటేల్ కలలు సాకారం కోసమే సమైక్యత పరుగు నిర్వహించినట్లు ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. శుక్రవారం




సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం మండలంలో 2కే రన్ నిర్వహించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా గరిడేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌ను ఎస్ఐ చలికంటి నరేష్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ స్వాతంత్ర్య సమరయోధుడు, స్వతంత్ర భారత మొట్టమొదటి హెూం శాఖ మంత్రి అయినా సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశంలో ఐక్యతను చాటేందుకు ఎంతో కృషి చేశారన్నారు.ఆయన ఉక్కు సంకల్పం నేటి యువతకు స్ఫూర్తి కావాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,యువత నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఐక్యతను చాటారు.

## ఉపాధిహామీ జాబ్ కార్డు కేవైసీ తప్పనిసరి



**మఠంపల్లి, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి)**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం పై తండా లో శుక్రవారం జాతీయ ఉపాధి హామీ పథకం పై స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి పొట్టే పంగు మట్టయ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ నరసింహారావు మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతిఒక్కరు కె వై సి చేయించుకోవలన్నారు.

## పత్తి లో రా రాజు విత్తనం సఫల కంపెనీ వారి ఆజేయ

చండూరు అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)

నాణ్యమైన పత్తి విత్తనాలలో సుఫల కంపెనీ సీడ్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ వారి ఆజేయ అనే విత్తనం చండూరు మండలం కస్తాల గ్రామం లోని నాతల విజయ్ అనే రైతు 3 ఎకరాలకు పెట్టడం జరిగింది. ఇప్పటివరకు 10 క్వింటాల్ పత్తి తీసినారు.ఇంకా చెట్టుకు 10 కాయలు 20 ఊడలు ఉన్నాయి. అంటే సగటున పూర్తి క్రాప్ పత్తి తీస్తే 3 ఎకరాలు కలిసి 50 క్వింటాల్ వరకు రావొచ్చని రైతు చెప్తున్నాడు.అందుకే రైతులు నాణ్యమైన పత్తి విత్తనాలను సాగు చేయాలని సుఫలా కంపెనీ సీడ్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ వాలు తెలియచేశారు. ఈ రైతు సమావేశంలో కస్తాల గ్రామం రైతులు సాయి లక్ష్మీ గణపతి అగ్రిబజార్ చండూరు యజమాని గంట శ్రీనివాస్ రెడ్డి కంపెనీ ఎరియా మేనేజర్ సైదులు తదితరులు పాల్గొనారు.




# బాగా చదువుకుంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

## ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చు

## పాఠశాల నిర్వహణ పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## – జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## తిరుమలగిరి సాగర్ కస్తూర్బా పాఠశాల ఆకస్మిక తనిఖీ

**నల్లగొండ, అక్టోబర్ 31,( ప్రజాజ్యోతి ప్రతినిధి ):**





బాగా చదువుకోవడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని,సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినిలకు సూచించారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, తిరుమలగిరి సాగర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఫేస్ రికగ్నిషన్ యాప్ (ఎఫ్ ఆర్ ఎస్) ద్వారా ఆన్లైన్లో అటెండెన్స్ ను పరిశీలించారు.ఈ సందర్భంగాఉపాధ్యాయులతో మాట్లాడుతూ రెగ్యులర్ గా పాఠశాలకు హాజరవుతూ సబ్జెక్టు విషయాల పట్ల ఎప్పటికప్పుడు అప్డేటెడ్ గా ఉండాలని అన్నారు. పాఠశాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని, పారిశుద్ధ్యం ,విద్యార్థినిల ఆరోగ్యం, భోజనం, తదితర అంశాల పట్ల ఏలాంటి సమస్యలు రాకుండా చూడాలని స్పెషల్ ఆఫీసర్ ను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 9 వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో బయో సైన్స్ తోపాటు, వివిధ సబ్జెక్టులు, జనరల్ నాలెడ్జ్ పై ప్రశ్నలు అడిగారు.పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాగా చదువుకోవడం ద్వారా



మంచి స్థానంలో ఉండొచ్చని, అంతేగాక విద్యార్థినిలు ఆర్థికంగా వారి కాళ్ళపై వారు నిలబడవచ్చని,అప్పుడే ఆత్మవిశ్వాసం పెరుగు తుందని అన్నారు. అనారోగ్యానికి గురి కాకుండా మంచి ఆహారం తీసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి కవిత, తదితరులు ఉన్నారు.

## నాగారం మండలంలో టూ కే రన్

నాగారం అక్టోబర్ 31 ప్రజా జ్యోతి.

జాతీయ ఐక్యత దినోత్సవం,రన్ ఫర్ యూనిటీ ఏక్తా ది వాస్ ను పురస్కరించుకొని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు ఆద్వర్యం లో టూ కే రన్ కార్యక్రమాన్ని నాగారం ఎక్స్ రోడ్ నుండి నాగారం విలేజ్ వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నాగారం మండల తాసిల్దార్ హరి కిషోర్ శర్మ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ నిత్య జీవితం లో నడక పరుగు తప్పని సరి అని అన్నారు. దేశ సమగ్రత, దేశ భద్రత దేశ ఐక్యత పౌరుల ఐక్యత కు చిహ్నంగా ఎక్తా దివస్ ను నిర్వహిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జమిదార్ లు వల్కి వెంకన్న,మందుల వెంకన్న రైటర్ శేఖర్, పోలీస్ సిబ్బంది రవీందర్,కమల్, శ్రీకాంత్,శ్రీను, నారాయణరెడ్డి, నరసింహ,రాము,లావణ్య, వెంకట బిక్షం,ఎలమకంటి సోమయ్య,భయ్యం వెంకన్న,కన్నెబోయిన రమేష్, ఆకుల ప్రతాప్,బాలకృష్ణ, నాగార్జున,సాయి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ షాక్ తో మూడు గేదలు మృతి.

**నాగారం అక్టోబర్ 31ప్రజా జ్యోతి**

నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో విద్యుత్ షాక్ తో మూడు గేదెలు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం యూట్యూబ్ గ్రామానికి చెందిన రైతు పేరాల చంద్రు కి చెందిన మూడు గేదెలు రోజువారీగా వేసుకుంటూ వెళ్ళగా బుధవారం కురిసిన అకాల వర్షానికి తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పాడి రైతు ఉపాధిని కోల్పోయాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ తీగలు తెగిపడి రెండు రోజులు గడుస్తున్న అధికారులు గుర్తించక పోవడంతో నిర్లక్ష్యనికి నిదర్శనం అని అన్నారు. మూగ జీవాల ప్రాణాలు పోతే తప్ప అధికారులు గుర్తించారా అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి రైతుకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలి అని గ్రామస్తులు డిమాండ్ చేశారు.



# కార్మికులు,కర్షకులు ఐక్యంగా పోరాడి సాధించుకున్నదే ఏఐటియుసి

ఏఐటీయూసీ మండల అధ్యక్షులు సారెడ్డి రాఘవరెడ్డి



మునగాల అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):%-

కార్మికులు కర్షకులు ఐక్యంగా ఉద్యమించి ఎర్ర జెండా సాక్షిగా పోరాడి సాధించుకున్న ఏఐటియుసి కార్మిక శ్రమ దోపిడిని అరికట్టేందుకు అండగా నిలిచిందని ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు సారెడ్డి రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ 106 సంవత్సరాల సందర్భంగా ఏఐటీయూసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి చిలంచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ ఆనాడు భారతదేశంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో 42 కార్మిక చట్టాలను గత పార్లమెంటు ద్వారా సాధించుకుందని ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలు ప్రవేశపెట్టిందన్నారు. దానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఏఐటియుసి పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అరికట్టేందుకు ఏఐటియుసీ తోనే సాధ్య మౌతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మామిడి చిన్న రామయ్య, ఉప్పుల ఉపేందర్ రెడ్డి, రామసాని శ్రీనివాస్ రెడ్డి, లింగరాజు, సిరపంగి కోటయ్య ,నాగుల మహేష్, కరుణాకర్, తంగిళ్ళ వెంకన్న, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కి అయ్యప్ప స్వాముల సన్మానం

పెన్ పహాడ్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు 13వ పడి అయ్యప్ప మాలాధారణ సందర్భంగా, కొద్ది రోజుల క్రితం పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా గడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ కర్త సీనియర్ గురుస్వామి డాక్టర్ రామినేని వీరయ్య అధ్యక్షతన శు క్రవారం దీక్ష స్వాములు ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ బచ్చు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందరితో ఆప్యాయ తో ఉంటూ కన్నె స్వాముల పట్ల భక్తి భావము కలిగి నిష్ఠ నియమాలతో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 13 వ సారి మాలాధారణ మరియు పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా చెరుకుపల్లి నాగేశ్వరరావు గురుస్వామి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఎంతో ఆనందదాయకమని, అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు చెరుకుపల్లి నాగేశ్వరరావు గురుస్వామి పై ఉండాలని అయ్యప్ప



దీక్ష స్వాములు గురు స్వాములు ఆశీర్వదించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మాలాధారణ అయ్యప్ప స్వాములు సీనియర్ గురు స్వాములు రాజలింగయ్య గురుస్వామి, సలిగంటి నాగయ్య గురుస్వామి ,సంధ్యాల బక్కయ్య గురుస్వామి, భాస్కర్ గురు స్వామి, వందమంది మాలాధారణ స్వాములు పాల్గొన్నారు.

# పెండింగ్ భూ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలి

భూ సంబంధ వ్యవహారాలలో పారదర్శకంగా పనిచేయాలి

- సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తుఫాను సమయంలో అంకితభవంతో పనిచేసిన అధికారులకు ప్రత్యేక అభినందనలు






నల్లగొండ, అక్టోబర్ 31,( ప్రజాజ్యోతి ప్రతినిధి ):

పెండింగ్ లో ఉన్న వివిధ దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవిన్యూ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆమె కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో రెవిన్యూ అధికారుల తో పలు అంశాల పై సమీక్షించారు.పెండింగ్ లో ఉన్న భూరికార్డులు, భూ భారతి, భూ వివాదల దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతిమండలంలో పెండింగ్ ఫిర్యాదు లను వారానికి ఒకసారి సమీక్షించాలని ,భూ సంబంధ వ్యవహారాల లో పారదర్శకతకు ప్రాధ్యనత ఇవ్వాలన్నారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమేపరిష్కరించాలన్నారు.సాదా బైనామల పై వచ్చిన ఫిర్యాదులను సైతం జాప్యం లేకుండా పరిష్కరించాలన్నారు. అసైన్డ్ భూముల విషయంలో పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలని,రెవిన్యూ అధికారులందరూ అంకితభావంతో, చిత్త శుద్ధితో పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. మొంథా తుఫాను సందర్బంగా భారీ వర్షాలతో చుట్టూ వరద నీరు చేరిన దేవరకొండ మండలం,కొమ్మేపల్లి ఎస్ టి గురుకుల పాఠశాల విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలించిన మండల ,డివిజన్ రెవెన్యూ అధికారులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్. జె శ్రీనివాస్, స్థానిక సంస్థలు ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహశీల్దార్లు ఉన్నారు.

# రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని తీసుకురావాలి

ఐకెపి కేంద్రాల్లో కొనుగోలు పక్రియ వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

రామడుగు ఐకెపి కేంద్రం ఆకస్మిక తనిఖీ

నల్లగొండ, అక్టోబర్ 31,( ప్రజాజ్యోతి ప్రతినిధి ):



వర్షాలు తగ్గినందున కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుకోవాలని, ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని



జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు .రైతులు వారి ధాన్యాన్ని ఆరబెట్టుకుని సిద్ధంగా ఉన్నట్లయితే కాంటాలు వేసి మిల్లులు పంపిస్తామని చెప్పారు. శుక్రవారం నల్గొండ జిల్లా, అనుముల (హలియా) మండలం, రామడుగు లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం కుప్పలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు.ప్రస్తుతం వర్షం తగ్గినందున ధాన్యాన్నిఆరబెట్టుకోవాలని, 17 శాతం తేమవచ్చిన వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.రెండు, మూడు రోజుల తర్వాత తిరిగి వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున త్వరితగతిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సైతం సరైన తేమశాతం, నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని చెప్పారు.జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.



# దేశంకోసం ప్రతిఒక్కరు ఐక్యత చాటాలి ..ఎస్ఐ కస్తాల గోపికృష్ణ




**పెన్ పహాడ్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):**

దేశంకోసం ప్రజలు, యువత కలిసి మెలిసి ఉండాలని ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ తెలిపారు.పెన్ పహాడ్ మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్రీయ ఏక్తా దివాస్ నిర్వహించి అనంతరం ఎస్సై మాట్లాడారు. యువత దేశం కోసం ఐక్యతతో ఉండాలని తెలిపారు.మండలంలో యూనిటీ ర్యాలీ నిర్వహించామన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివాస్ గా పిలుస్తామని అన్నారు. వల్లభాయ్ పటేల్ పోరాట పటిమ ద్వారా భారత దేశ చరిత్రలోనే ప్రఖ్యాత వ్యక్తిగా గుర్తింపు పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధారావతు లాలు నాయక్ ,పెన్ పహాడ్ మండలంలోని వివిధ గ్రామాల యువకులు విద్యార్థులు మరియు ఏఎస్ఐ రాములు , హెడ్ కానిస్టేబుల్ మురళీధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది వంశి, బోసు, సైదులు, శైలజ, రవి, జానకి రాములు ,రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జోసఫ్, భీమేష్, పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

**మఠంపల్లి అక్టోబర్ 31(ప్రజాజ్యోతి)**

మఠంపల్లి మండల కేంద్రంలో ఇందిరాగాంధీ 41వ వర్ధంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఇందిరాగాంధీ సేవలను,ఆమె చేసిన సంస్కరణలను గుర్తుచేసుకుంటూ,పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.మండల కేంద్రంలో మఠంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి శౌరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్ విచ్చేసి మాట్లాడుతూ ఇందిరాగాంధీ "ఉక్కు మహిళ"గా దేశానికి పేదల అభివృద్ధి కోసం చేసిన గరిభీ హటావో వంటి నినాదాలు, బ్యాంక్ జాతీయీకరణ,రాజ భరణాల రద్దు వంటి గొప్ప సంస్కరణలను గుర్తు చేశారు.ఇందిరాగాంధీ



కలలు దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించాయనీ ఆమె ఆశయాలు కొనసాగాలంటే యువ నాయకులకు ప్రోత్సాహం ఇవ్వాలనీ అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

## డిఆర్డీఏ పిడి వై. శేఖర్ రెడ్డి



నిడమానూరు, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):మండలంలోని ఊట్కూరు,మారుపాక గ్రామాల్లలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో శుక్రవారం డిఆర్డీఏ పిడి వై. శేఖర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ




ఊట్కూరు ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం రాసులను పరిశీలించి త్వరితగతిన ధాన్యం కాంటాలు వేసి రైతులు,స్టాక్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా మారుపాక ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రికార్డులు అసంపూర్తిగా నమోదు చేయడంతో పీడీ ఐకేపీ టీం లీడర్, సభ్యులపై గరంగరంగా అయినాడు... రికార్డులు అసంపూర్తిగా నమోదు... ధాన్యం రాశులు నిల్వలు అధికంగా ఉండడం,దాన్యం కాంటాలు నామామాత్రంగా ఉండడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు .అదేవిధంగా ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం తేమశాతం17,దొడ్డు రకం ధాన్యం 1010రకం లో తాలు పెట్టాలని సూచిస్తే.. తప్పని సరిగా తాళ్లు పెట్టాల్సిందే అని పేర్కొన్నారు.అదేవిధంగా ధాన్యం రాశులు నల్ల గింజలు త్వరలో అవికూడా ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు.అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్వరితగతిన ధాన్యం కోనుగోలు చేప్పటికాంటాలు నిర్వహించాలని డిఆర్డీఏ పిడి వై. శేఖర్ రెడ్డి సూచించారు.వారి వెంట సిసి సైదులు,సిఆర్పి రేణుకా, కమిటీ సభ్యులు,వివోఏ శంకర్, ఐకేపీ సిబ్బంది,రైతులు,అమాలీ,తదితరులు ,పాల్గొన్నారు.

# 2కె రన్ ప్రారంభించి పాల్గొన్న జిల్లా ఎస్పీ

**నల్లగొండ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి )**

జాతీయ ఐక్యత దినోత్సవం ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ పర్ యూనిటీ కార్యక్రమంలో బాగంగా 2 కె రన్ కార్యక్రమం పట్టణ



కేంద్రంలోని యన్.జి కళాశాల నుంచి క్లాక్ టవర్ వరకు జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జెండా ఊపి ప్రారంభించి, పోలీస్ అధికారులు, సిబ్బంది,స్థానిక యువత,




విద్యార్థిని విద్యార్థులు,ఇతర అధికారులు దాదాపు 500 మందితో కలిసి దేశ సమైక్యతను ప్రతిబింబించేలా ఉత్సాహంగా ఈ పరుగులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సర్దార్ పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి, 550 కి పైగా సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయుటకు దృడ సంకల్పంతో ఏలాంటి వత్తిడికి లొంగకుండా కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయి పటేల్ అన్నారు. అతని 150 వ జయంతి సందర్భంగా మనందరం ఆయన ఆశయాలను గుర్తు చేసుకుంటూ దేశ సమగ్రత, ఐక్యత దేశ భక్తితో కలిసి ఉంటూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.అనంతరం జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు రాజశేఖర్ రెడ్డి,మహాలక్ష్మయ్య, జితేందర్ రెడ్డి, శ్రీను నాయక్,రఘువీర్ రెడ్డి ఆర్ ఐ లు సంతోష్, శ్రీను,సూరప్ప నాయుడు, హరిబాబు ఎస్సైలు సైదులు, గోపాల్ రావు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**గరిడేపల్లి,అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, తాళ్ల మల్కాపురం సబ్ సెంటర్ ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చంద్రశేఖర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలోని వ్యాక్సిన్ నిల్వలు,పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు.ఆసుపత్రి పరిధిలో గర్భిణుల వివరాల నమోదు,ఓపీ తదితర విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవటంతో పాటు సిబ్బంది కూడా తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసిబ్బంది దీర్ఘకాలిక పేషంట్లకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయాలని,సిబ్బంది తీసుకొవాల్సిన పలు విషయాలపై సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమం డాక్టర్ నరేష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘదళారులను నమ్మి మోసపోవద్దు... నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం

-ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలి-

-నందికోండవారిగూడెంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం

**నిడమానూరు, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):**

మండలంలోని నందికోండవారిగూడెం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నిడమానూరు మార్కెట్ చైర్మన్





అంకతిసత్యం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యపు ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని తెలియజేశారు.అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకూడదని రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఖరీఫ్ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోకూడదని రైతులు తాలు,పొల్లు లేకుండా దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధర ..ఏ1ధర 2389,బి రకం ధర 2369లు పొందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు యడవెల్లి వల్లభ్ రెడ్డి, నిడమానూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీటిసి నందికొండ రామేశ్వరి మట్టా రెడ్డి, నందికొండ వారిగూడెం మాజీ సర్పంచ్ ,కోండా జానమ్మ,జానయ్యగౌడ్, పిసిసి డెలికేట్ ముంగి శివ మారయ్య , ఏవో ముని కృష్ణ, ఏపిఎం నరసింహ,ఏఈవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోపోల్లు చిరంజీవి,మేరెడ్డి వెంకట్ రమణ, సతీష్,ఐకేపీ సిబ్బంది,గ్రామ సంఘ బంధం కమిటీ,పలువురు కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు ,గ్రామప్రజలు,తదితరులు,పాల్గొన్నారు

# ఫీజు రియంబర్మెంట్స్ బకాయిలు విడుదల చెయ్యాలి

బిఆర్ఎస్వీ అధ్వర్యంలో నల్గొండ కలెక్టరేట్ ముట్టడి

బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కట్టా శ్రీనివాస్, నాగార్జున

**నల్గొండ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)**

బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కట్టా శ్రీనివాస్, నాగార్జున ఆధ్వర్యంలో నల్గొండ కలెక్టరేట్ ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కట్టా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఒక్క పిలుపు తో రాష్ట్రవ్యాప్తంగా అన్ని



జిల్లాల కలెక్టర్ల వద్ద బిఆర్ఎస్వీ కార్యకర్తలు విద్యార్థులు ధర్న కార్యక్రమం చెపట్టడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బకాయి ఉన్న 8వేల కోట్ల ఫీజు రియంబర్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం ప్రభుత్వం కమీషన్ల కోసం కాంట్రాక్టు వాళ్ళకు బిల్లులను విడుదల చేసింది కానీ 20లక్షల పైచిలుకు చదువుతున్న విద్యార్థులకు మాత్రం ఫీజు రియంబర్స్ బిల్లులు విడుదల చేయడం లేదుదీని వల్ల విద్యార్థులు మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు ఉన్నత చదువులు కోసం వెళ్ళడానికి కాలేజీ యజమాన్యాలు విద్యార్థులను ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్ ఇస్తం అని చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఆస్తులను తాకట్టు పెట్టి సర్టిఫికేట్స్ తీసుకునే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడింది చరిత్రలో మొదటిసారి కాలేజీ యజమాన్యాలు ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేయడం సిగ్గుచేటు ఇప్పటికైనా ప్రభుత్వం దిగిరాకపోతే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థిని కదిలించి సచివాలయన్ని ముట్టడి చేస్తాం ఫీజు రియంబర్మెంట్స్ విడుదల చేసే వరకు మా పోరాటం ఆగదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి అబినయ్ , అంబటి ప్రణీత్, జెట్టి శివ ప్రసాద్,నోముల క్రాంతి, లక్ష్మణ్, బాలాజీ, టోని, భాస్కర్ పెద్ద ఎత్తున బిఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# కస్తాల గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

ముఖ్య అతిథిగా:- చండూరు ఆర్ డి ఓ శ్రీదేవి

**చండూరు అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)**

చండూరు మండల రైతు సేవా సహకార సంఘం చండూరు ఆద్వర్యంలో కస్తాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఆర్ డి ఓ శ్రీదేవి , రైతు సేవా సహకార సంఘం అధ్యక్షులు డి.సి.సి.బి డైరెక్టర్ కోడి సుష్మా వెంకన్న ప్రారంభోత్సవం చేయనైనది. రైతులు తమ యొక్క వడ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్ - ఏ కు 2389/- మరియు గ్రేడ్ - బి కు 2369/- రూపాయలు మండల కేంద్రం లోని రైతులు తమ వడ్లను దళారులకు అమ్మి మోసపోవద్దు. ప్రభ్యుత్వం తెలిపిన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ మద్దతు ధర పొందగలరు . రైతులు వడ్లను కేంద్రానికి తీసుకవచ్చేటప్పుడు రైతు ఆధార్ కార్డు,బ్యాంక్ పాసు పుస్తకం,భూమి పాసుపుస్తకాలు ఒకే రైతువి కేంద్రం లో సమర్పించగలరు . తేమ 17% లోపు ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు . రైతులు తమ ఆధార్ కార్డు కి ఫోన్ నెంబర్ తప్పకుండా లింక్ చేసుకొని ఉండాలి . రైతులు తమ పంట నమోదు వరి అని ఉన్నదో లేదో తమ ఏ ఈ ఓ దగ్గర సరిచూసుకోగలరు .ఇట్టి అవకాశాన్ని మండల రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు





సూచించారు .ఇట్టి కార్యక్రమము లో యం పి డి ఓ యాదగిరి ,యం ఆర్ ఓ చంద్రశేఖర్ , ఏ ఓ చంద్రిక ఏ ఈ ఓ భార్గవి సంఘ డైరెక్టర్లు కట్ట భిక్షం,బోడ ఆంజనేయులు,డోలె నర్సాజీ,అచ్చిన శ్రీనివాసులు,చెరుపల్లి ఆంజనేయులు,సంఘ సెక్రటరీ పాల్వాయి అమరేందర్ రెడ్డి సిబ్బంది రైతులు మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారతావనికి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

**మునగాల అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):%-**

దేశ సమైక్యతకు పాటుబడిన ఉక్కుమనిషి భారతరత్న అవార్డు గ్రహీత సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి(అక్టోబర్ 31)ని పురస్కరించుకొనిఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ 'రాష్ట్రీయ ఏకతా దివస్' (జాతీయ ఐక్యతా దినోత్సవం) ను శుక్రవారం మనగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం పాటుపడిన మహనీయుడని, ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఐక్యం చేసిన ఉక్కుమనిషి అని, భారతదేశ తొలి ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన స్మృతికి ఘనంగా నివాళు లర్పిస్తున్నారన్నారు. మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ తొలి హెూం మంత్రిగా చేసిన వ్యక్తి అని, దేశాన్ని ఐక్యం చేసి మనలో సమైక్య స్ఫూర్తినీ నింపిన ఉక్కుమనిషి అని, ఆ మహనీయుడు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన లేకపోతే మన భారతదేశం కాశ్మీర్, పాకిస్తాన్ లాగా అనునిత్యం కొట్టుకునే పరిస్థితిలోనే ఉండే వాళ్లమని ఆయన అన్నారు.అదేవిధంగా న్యూ ప్రజ్ఞా విద్యా సంస్థల కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి మాట్లాడుతూ దాదాపు 565 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన నవభారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసిన దార్శనికుడు అని, దేశ అభివృద్ధికి పునాది వేసిన శక్తివంతమైన నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన త్యాగం, సేవాస్ఫూర్తి మన దేశానికి ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్సై బి.ప్రవీణ్ కుమార్, రేపాల గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి,సామాజిక కార్యకర్త గంధం సైదులు, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, విద్యార్థిని విద్యార్థులు, యువకులు, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

